క్లుప్తంగా

ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లకు దరఖాస్తులు

త్రిపురారం : తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో పదో తరతగతి, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 13వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు చెన్నాయిపాలెం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల కోఆర్డినేటర్ లావురి వెంకన్న నాయక్, సహయ కోఆర్డినేటర్ మాలోతు దశరథ నాయక్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ పొందాలంటే రికార్డు షీట్, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫొటోలు, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ల కోసం పదో తరగతి మెమో, టీసీ, ఆధార్‌కార్డు, రెండు పాస్ ఫొటోలు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు పాఠశాలలో, 98495 73645, 85559 17912 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

మిర్యా లగూడ టౌన్ : అభివృద్ధి కార్యక్రమాల వద్ద సూచిక బోర్డుల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సమాచార హక్కు సలహా, రక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సరికొండ రుషికేశ్వర్‌రాజు ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ రక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్. పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి నీలా గణేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు హరికృష్ణ, జాను, నరసిమన్‌సింగ్, రమేశ్ సింగ్, రాజేష్ పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు కల్పించాలి

డిండి : పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని పౌరసరఫరాల శాఖా జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో వాహనదారులకు ఉండాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారంగా సౌకర్యాలు లేకపోతే మొదటగా నోటీసు జారీ చేస్తామని, తీరు మార్చుకోకపోతే రూ.25000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

త్రిపురారం : దివంగత నేత నోముల నర్సింహయ్య 67వ జయంతి సందర్భంగా ఆదివారం హాలియాలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించే మెగా హెల్త్ క్యాంపును త్రిపురారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గిరిజన అభివృద్ధి సంస్థ సహకార చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి మెగా హెల్త్ క్యాంపు కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్, యూత్ అధ్యక్షుడు రవి నాయక్ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



విజయసింహారెడ్డిని సన్మానిస్తున్న రైతులు

మిర్యాలగూడ అర్బన్ : ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడిని ఈదులగూడం, రామ్‌నగర్, హౌసింగ్‌బోర్డు, గొల్లగూడం రైతులు శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు మన్యం లింగారెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండి యాదగిరిరెడ్డి, చల్ల వెంకన్న, మన్యం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు కిషోర్, చల్ల వెంకట్రామయ్య, దారం మల్లేష్, గందం రాజు, చిలక లింగారెడ్డి, విజయ్, నవీన్, కామేశ్వర్‌రెడ్డి, సత్తిరెడ్డి, జానికిరెడ్డి పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) క్యాలెండర్‌ను శనివారం ఎంఈఓ తరి రాము ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీపీయూఎస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాగర్, నక్క శ్రీనివాస్, మండల బాధ్యుడు అమరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టరూ!

- గుంతలమయంగా లింకు రోడ్లు
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- వర్షాలకు ధ్వంసమైన కాజ్‌వేలు



గుంతలమయంగా ఉన్న మొసంగి-తమ్మడపల్లి రోడ్డు



గుర్రంపోడు శివారులోని బ్రిడ్జిపై ఏర్పడ్డ గుంతలు

గుర్రంపోడు : మండలంలో పలు గ్రామాల్లో లింక్ రోడ్లు మరమ్మతులు లేక అధ్వానంగా తయారయ్యాయి. గతంలో ప్రధాన మంత్రి సడక్ యోజన్ కింద పలు గ్రామాల మధ్య నిర్మించిన బీటీ రోడ్లు మరమ్మతులు చేపట్టక గుంతమయంగా మారాయి. దశాబ్ద కాలం దాటినా ఆ రహదారులకు మరమ్మతలు చేపట్టలేదు.

ప్రధాన రోడ్ల పరిస్థితి అంతే

మండలకేంద్రం నుంచి చండూరుకు గల 15 కిలోమీటర్ల రహదారి సైతం అధ్వానంగా తయారైంది. ఈ మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సులు వర్షాకాలంలో తరచూ రద్దువుతున్నాయి. ఊట్లపల్లి నుంచి తేనపల్లి వరకు గల రహదారి కంకర తేలి ద్విచక్రవాహనాలు కూడా నడవలేనంత దారుణంగా మారాయి. ఉట్లపల్లి గ్రామస్తులు చుట్టూ ఎనిమిది కిలోమీటర్ల అదనపు దూరం ప్రయాణించి మండల కేంద్రానికి చేరుకోవాల్సి వస్తుంది. తేరాటిగూడెం-మొసంగి క్రాస్‌రోడ్డు వరకు బీటీ రోడ్డు ఉన్నా మధ్యలో బ్రిడ్జి నిర్మించాల్సి ఉన్న కంట్రాక్టర్ పనిచేయకుండా వదిలేయడంతో రాకపోకలు సాగక చుట్టూ తిరిగి చేపూరు మీదుగా ఆరుకిలోమీటర్ల అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తుంది. ఆమలూరు వాగులో బ్రిడ్జి నిర్మాణానికి నోచుకోక చుట్టూ ఎనిమిది కిలోమీటర్ల అదనపు దూరం ప్రయాణించి చేపూరు రోడ్డుకు చేరుకోవాల్సి వస్తుందని ఆమలూరు గ్రామస్తులు వాపోతున్నారు.

కాజ్‌వేలు బ్రిడ్జీలుగా మారేదెప్పుడో

పలు గ్రామాల మధ్య కాజ్‌వేలు జీవనదుల్లా ప్రవహిస్తూ రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఏఎమ్మార్పీ నీటితోపాటు వర్షాలు తోడు కావడంతో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండి ప్రయాణం కష్టంగా మారింది. కాజ్‌వేలు నాచుపట్టి ద్విచక్రవాహనాలు జారుతూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆమలూరు-నడికూడల మధ్య, లక్ష్మీదేవిగూడెం రోడ్డులో, కొప్పోలు- బుడ్డరెడ్డిగూడెంల మధ్య, కొత్తలాపురం- మొసంగిల కాజ్‌వేలను బ్రిడ్జీలుగా మార్చాల్సి ఉంది.

తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి



గుర్రంపోడు-చండూరుల మధ్య రోడ్డు బాగా దెబ్బతింది. ఈ దారిలో నిత్యం నడిచే ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ స్కూల్ బస్సులు రోడ్డు బాగా లేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కనీస మరమ్మతులు కూడా చేయకపోడవంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తక్షణమే ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి .

– వనమాల కామేశ్వర్ గుర్రంపోడు

మరమ్మతులకు రూ.18కోట్లు మంజూరు



మండలంలోని పలు గ్రామాల లింక్‌రోడ్లకు గాను 19పనులకు రూ. 18 కోట్లు సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి కేటాయించిన నిధులు మంజూరయ్యాయి. మండలంలోని ప్రధానంగా చామలేడు, పోచంపల్లి, వట్టికోడు తేనపల్లి నుంచి ఘాశీరాం తండా నుంచి తదితర గ్రామాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. వీటికి సంబంధించి టెండర్లను పిలవాల్సి ఉంది. టెండర్లు పూర్తిగానే పనులు ప్రారంభిస్తాం.

– పీఆర్ ఏఈ శ్రీనివాసరావు

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన



విద్యార్థులకు బ్యాగులు, ట్రంకు బాక్సులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకులాల్లో విద్యాబోధన ఉందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలంలోని ఎస్సీ గురుకుల పాఠశాల (ఎస్ఎల్‌బీసీ)లో విద్యార్థులకు నూతన బ్యాగులు, ట్రంకు బాక్సులు, బెడ్ షీట్స్, బెల్టులు, ఐడీ కార్డులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారాన్ని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎస్సీ గురుకుల పాఠశాల సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీ ఈనెల ఆఖరిలోగా పూర్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, తిరుమలగిరి మండల ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, అనుముల, పెద్దవూర మండలాల ఎంపీపీల గౌరవ సలహాదారులు పురుషోత్తం, సుందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్స్‌పాల్ రవీందర్, నాయకులు బాణావత్ శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలపై నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్

త్రిపురారం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయడం తగదని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమాశానికి వారు హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు తప్పించుకునే పని చేయరాదన్నారు. సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగడం సరైంది కాదని గ్రామాల్లో అభివృద్ధి పనులపై సర్పంచ్‌లు, ఎంపీటీలు లెక్కల వారీగా అవగాహన కలిగి ఉండాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి పల్లె ప్రకృతి కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. పలు సమస్యలపై ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అధికారులను నిలదీశారు. పెద్దదేవులపల్లికి మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఎంపీటీసీ అంబటి రాము సభదృష్టికి తీసుకురాగ, భగీరథ అధికారి ట్యాంక్‌లు నింపుతున్నాం, సరఫరా చేసే ఆపరేటర్ లేదని తెలిపారు. అలాగే ఎస్టీ విద్యార్థులకు హాస్టల్ వసతి లేదని జెడ్పీటీసీ భారతీ తెలుపుగా ట్రైకార్ చైర్మన్ స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హాస్టల్ వసతి ఏర్పాటయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మొదటి సారి మండల సర్వ సభ్య సమావేశానికి వచ్చిన ట్రైకార్ చైర్మన్‌ను ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ధనావత్ భారతీ, వైస్ ఎంపీపీ మట్టయ్య, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, డిప్యూటీ తహసీల్దార్ సైదులు, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, కోఆప్షన్ మెంబర్ హస్సేన్, ఎంపీఓ భిక్షం రాజ్, ఎంపీపీ గౌరవ సలహధారు అనుముల శ్రీనివాస రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ



మిర్యాలగూడ : సమావేశానికి హాజరైన కవిత, పార్టీ శ్రేణులు

మిర్యాలగూడ టౌన్ : భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు జాతీయ పార్టీ కార్యాచరణను రూపొందిస్తుందని బీజేపీ రాష్ట్ర నేత, అసెంబ్లీ నియోజకవర్గ పాలక్, ప్రముఖ సినీ నటి కవిత అన్నారు. శనివారం పట్టణంలోని నందిపాడులో గల బృందావన్ గార్డెన్‌లో బూత్ స్థాయి కమిటీల ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో జాతీయ, రాష్ట్ర నాయకులు మాట్లాడిన అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బణావత్ రతన్‌సింగ్ నాయక్, రాష్ట్ర నేత సాధినేని శ్రీనివాస్‌రావు, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, ఎడ్ల రమేష్, రమాదేవి, వెంకట్‌రెడ్డి, గిరి, రవికుమార్, వేణు, బండారు ప్రసాద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

దేవరకొండ : బీజేపీ నియోజకవర్గ బూత్ స్థాయి అధ్యక్షులు, కార్యకర్తల మహాసమ్మేళనం పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ వర్చువల్‌గా ఈ మహా సమ్మేళనంలో మాట్లాడారుక. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీపాలక్ వి. రామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేశ్, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ, నాయకులు లాలూనాయక్, వినోద్‌రాథోడ్, అంజయ్య, మురళి పాల్గొన్నారు.

హాలియా : పట్టణంలోని లక్ష్మీనర్సింహ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి బీజేపీ ముఖ్య కార్యకర్తలు, పోలింగ్ బూత్ కమిటీ, శక్తి కేంద్రాల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు కంకనాల శ్రీధర్‌రెడ్డి, నియోజకవర్గ పాలక్ కపిలవాయి దిలీప్‌కుమార్, సాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ పానుగోతు రవికుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై శ్రేణులకు ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డ ప్రసంగాన్ని స్క్రీన్ మీద కార్యకర్తలకు చూపించారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చలమల్ల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్షులు, శక్తి కేంద్రాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రహదారి నిర్మాణ పనులను చేపట్టాలని వినతి

మిర్యాలగూడ : అస్తవ్యస్తంగా ఉన్న దామరచర్ల-జాన్‌పాడు రహదారి నిర్మాణ పనులను చేపట్టాలని కోరుతూ శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ డివిజన్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్‌కు సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వినోద్‌నాయక్ మాట్లాడుతూ ఈనెల 26, 27 తేదీల్లో జాన్‌పాడు దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున వెంటనే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్, పార్టీ నాయకులు పాపానాయక్, ఎర్రనాయక్, కోటిరెడ్డి పాల్గొన్నారు.



ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ప్రజల నమ్మకమే బ్యాంకు అభివృద్ధికి దోహదం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎండీ గణేశ్

మిర్యాలగూడ అర్బన్ : ప్రజలు సుధా బ్యాంకుపై పెట్టుకున్న నమ్మకంతోనే 25ఏళ్లుగా ఎలాంటి ఎన్‌పీఏలు లేకుండా కొనసాగుతుందని ఆ బ్యాంకు ఎండీ పెద్దిరెడ్డి గణేశ్ తెలిపారు. శనివారం పట్టణంలోని విజయగార్డెన్స్‌లో ఖాతాదారులు, వ్యాపారులు, ప్రజలతో నిర్వహించిన బ్యాంకు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిరు వ్యాపారులు, పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా బ్యాంకు కార్యాకలాపాలు కొనసాగుతున్నాయని, ఖాతాదారుల నమ్మకంతో అత్యధిక డిపాజిట్లు కలిగి ఉన్న బ్యాంకు సుధా బ్యాంకు అన్నారు. మరింత సేవా దృక్పథంతో బ్యాంకు సేవలు విస్తరించడంతో పాటు మారిన సాంకేతిక పరిజ్ఞానంతో, రిజర్వ్ బ్యాంకు పరిధిలోని అన్ని రకాల నిబంధనలతో ఖాతాదారులకు మరింత చేరువవుతామని తెలిపారు. అనంతరం నూతన క్యాలెండర్, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోషియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ కర్నాటి రమేష్, అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కంచి సత్యనారయణ, బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ నంద్యాల రాజేష్, బ్యాంకు సీనియర్ ఆఫీసర్ ఎఎస్.రాజు తదితరులున్నారు.

సృజనాత్మకతను వెలికితీయాలి



ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ భగవాన్ నాయక్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఈనెల 3న నిర్వహించిన టీఎల్ఎం మేళాలో అద్భుత ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకు శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ భగవాన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన 'తొలిమెట్టు' కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తరి రాము, నోడల్ అధికారి సైదానాయక్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మంకెన రామచంద్రారెడ్డి, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎరనాగుల సైదులు, ఆవుల మధు, సైదయ్య, కూన్‌రెడ్డి సైదిరెడ్డి, నోవ, మోతీలాల్, శివప్రసాద్, వెంకన్న, భాస్కర్‌గౌడ్, ఆనందగిరి పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రంగారెడ్డి జిల్లాలోని మన్నెగూడలో ఈనెల 13,14వ తేదీల్లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఐదో మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వడ్య రాజు కోరారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం సభ్యులతో కలిసి ఆయన మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎం నోడల్ అధికారి సైదానాయక్, మండల అధ్యక్షుడు సైదులు, నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. దీంతో శనివారం మైనార్టీ మండల కమిటీ సభ్యులు, పలు గ్రామాల ఎంపీటీసీ ఆధ్వర్యంలో నూతన చైర్మన్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ దస్తగిరి, పెద్దదేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము, రవి పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

మిర్యాలగూడ : మిషన్ భగీరథ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం గ్రామంలోని మిషన్ భగీరథ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న కార్మికులకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రతి నెలా ఒకటో తేదీన కార్మికులకు వేతనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, నాయకులు మల్లు గౌతంరెడ్డి, కార్మికులు రవి, వేణు, సందీప్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మండలంలోని అవంతీపురంలోని బేడబుడుగ జంగాల కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం గ్రామాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. గ్రామస్తులకు తాగునీరు, రోడ్డు, డ్రెయినేజీ, విద్యుత్, పక్కా గృహాల సౌకర్యం లేక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, రవినాయక్, లింగయ్య, కోటయ్య, శ్రీను, సైదులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సేవలు అభినందనీయం



ఆర్డీఓకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సేవలు అభినందనీయమని దేవరకొండ ఆర్డీఓ గోపిరాం అన్నారు. శనివారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఆ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సీనియర్ సిటిజన్ల అవసరాలను గుర్తించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపించడం హర్షణీయమన్నారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన మహాలక్ష్మి కంటి వైద్యశాల సహకారంతో సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు టి.నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరి లింగయ్య, నారాయణరెడ్డి, దామోదరెడ్డి, ఐజాక్, శాంతకుమారి, యూసూఫ్ షరీఫ్ పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే కృషి



మహిళా టీచర్లను సన్మానిస్తున్న నాయకులు

దేవరకొండ : సావిత్రిబాయి పూలే మహిళా అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతి వారోత్సవాల సందర్భంగా శనివారం దేవరకొండ మండల పరిధిలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం, బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యాలయంలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి మాట్లాడారు. ప్రత్యేక పాఠశాలను స్థాపించి స్త్రీ విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సరికొండ జనార్దన్‌రాజు, ఎస్ఎన్ చారి, శైలజ, సంపూర్ణ, శ్రీదేవి, భాస్కరాచారి, వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గడ్డి మందు తాగిన మహిళ ప్రాణాలు కాపాడినం'

మిర్యాలగూడ అర్బన్ : గడ్డిమందు తాగిన మహిళకు అరుదైన వైద్యం చేసి ప్రాణాలు కాపాడామని శ్రీ బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.శశిధర్‌రెడ్డి, పోషం సునీత శ్రీనివాస్, సీహెచ్ గోపినాథ్‌లు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దామరచర్ల మండలం తిమ్మాపురం గ్రామం తర్పుతండాకు చెందిన భూక్యా నీలా గత నెల 30న కుటుంబ కలహాలతో ఇంట్లోని గడ్డిమందు (పెరాక్వేంట్ పాయిజన్)ను తాగిందని, కుటుంబ సభ్యులు మా ఆస్పత్రికి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఆమె పరిస్థితిని పరిశీలించి కుటుంబ సభ్యుల భరోసాతో డాక్టర్ పీఎస్. మనోజ్, ఎస్.సంతోష్‌కుమార్‌లతో కూడిన వైద్యుల బృందం మెరుగైన వైద్యం అందించడంతో పాటు హిమో పర్ఫ్యూజన్ డయాలసిస్ ద్వారా రోగి శరీరంలోని విషాన్ని తొలగించినట్లు తెలిపారు. దీంతో రోగి పూర్తిగా కోలుకోవడంతో శక్రవారం సాయంత్రం డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

హాలియా : రానున్న కాలంలో స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ సీపీఎం జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏప్రిల్ 5న నిర్వహించే ప్రజా సంఘాల 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి సీపీఎం సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కున్‌రెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు అవుతా సైదులు, కొండేటి శ్రీను, సీనియర్ నాయకులు లింగారెడ్డి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, దైద శ్రీను, కుర్ర శంకర్‌నాయక్, కందుకూరు కోటేశ్, నాయకులు దైద జానకమ్మ, ధనమ్మ, కొప్పు వెంకన్న, ఇద్దయ్య, సోమయ్య, పుల్లయ్య, రవినాయక్, వెంకన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

సంక్షిప్త సమాచారం

● రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక

గుర్రంపోడ్ : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన పాలడుగు రూతు సోషల్ సైన్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం బి.హిమజ శనివారం ఒక ప్రకటనలో శనివారం జిల్లా స్థాయిలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర టాలెంట్ పరీక్షలో వందకు 67 మార్కులతో రెండో ర్యాంకు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూతును సాంఘికశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ మంజుల, ఉపాధ్యాయులు, అభినందించారు.

● రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

మిర్యాలగూడ టౌన్ : స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్ట్, పిల్లల కోసం – తెలంగాణ బాలల రచయితల సంఘం సంయుక్తంగా నిర్వహించిన బాలల సైన్స్ కథా-నవల పోటీల్లో మిర్యాలగూడ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. భవ్యశ్రీ రాసిన 'తీరిన బాధ' కథ ఎంపికైనట్లు ఆ సంఘం డాక్టర్ వీఆర్ శర్మ శనివారం ఫలితాలను విడుదల చేశారు.

● ఆర్టీఐ పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సైదులు

మిర్యాలగూడ : సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వేములపల్లి మండలం ఎరుకులగుట్ట గ్రామానికి చెందిన నామా సైదులు ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్ సైదులుకు నియామకపత్రం అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధక్షుడు వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, తరుణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

● సమస్యల పరిష్కారానికి పోరాటాలు

దేవరకొండ : ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రమావత్ అంజయ్యనాయక్ అన్నారు. శనివారం దేవరకొండ మండల పరిధిలోని తెలుగుపల్లిలో నిర్వహించిన సీపీఐ గ్రామశాఖ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం సీపీఐ 98వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. లింగమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి కేశవరెడ్డి, రామస్వామి, సుదర్శన్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

● తైక్వాండో పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన తైక్వాండో పోటీల్లో 17మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు తైక్వాండో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎన్. రమేశ్ తెలిపారు.వీరికి జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించామని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు యల్లో బెల్ట్ ప్రదానం చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్, ఉపాధ్యాయులు సీహెచ్.యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

● ఆర్థిక సాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన కొలువుల కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం డిండి పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మృతుడి భార్య తిరుపతమ్మకు ఆర్థిక సాయంగా రూ.15వేలను అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు శ్రీను, కార్యదర్శి శ్రీను, కోశాధికారి బల్గూరి సాయిబాబా పాల్గొన్నారు.

● విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్, ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్ విభాగాల్లో అడవిదేవులపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఆ విద్యార్థులకు ఎల్టా జిల్లా అధ్యక్షుడు అబ్బాస్ అలీ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ పోటీల్లో ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్ విభాగంలో ప్రథమ స్థానం రూప, ద్వితీయ స్థానంలో చారణ్య, స్టోరీ టెల్లింగ్‌లో ప్రథమ స్థానంలో అడవిదేవుపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన భవ్యశ్రీ, ద్వితీయ స్థానంలో కేజీబీవీకి చెందిన విద్యార్థిని స్రవంతిలు నిలిచారు.

● బంజారా ఆఫీషియల్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : బంజారా ఆఫీషియల్ క్యాలెండర్‌ను మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ భూక్య శ్రీను నాయక్, మాడుగులపల్లి ఏఓ ధీరావత్ సైదానాయక్ శనివారం స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిరంజన్‌రెడ్డి,దశరథనాయక్, రవినాయక్ ఉన్నారు.